

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఆదివారం,20 ఏప్రిల్ 2025
8
కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా


# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దారి చూపే
# దార్శనికుడు చంద్రబాబు

**- సీఎం చంద్రబాబు నాయుడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

**- నవ్యాంధ్ర రూప శిల్పి నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందన్న మంత్రి దుర్గేష్**

**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

సీఎం చంద్రబాబు నాయుడి 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. నేడు(ఏప్రిల్ 20) సీఎం చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పదిహేనేళ్లు ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలోఎప్పటికీ రికార్డేఅని ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో క్రియాశీలపాత్ర పోషించిన చంద్రబాబు నాయుడు సాధించిన విజయాల్ని తరచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృషి,క్రమశిక్షణ కనిపిస్తాయి.అవి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాయన్నారు.అభివృద్ధిని,సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టించారు.పెట్టిస్తూనే ఉన్నారు అని పేర్కొన్నారు.సంక్షోభం నుంచి అవకాశాలు సృష్టించుకోవాలన్నది చంద్రబాబునాయుడు తరచూ చెప్పేమాట..చెప్పడమే కాదుదాన్ని ఆయన ఆచరణలో చూపించిన గొప్ప వ్యక్తి అన్నారు. అపార పరిపాలనా అనుభవం,దార్శనికత ఉన్న చంద్రబాబునాయుడు నేతృత్వంలో నవ్యాంధ్ర అభివృద్ధి జరిగి తీరుతుందన్నారు.సుదీర్ఘ రాజకీయజీవితంలో చంద్రబాబు నాయుడు అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. కిందపడిన ప్రతి సారీఅంతే ఉత్సాహంతో పోరాటంప్రారంభించి మళ్లీగెలిచి చూపించారు.అది ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, నవ్యాంధ్రలకు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రజలకు కొత్త తరహా పాలనను పరిచయం



చేశారు. శ్రమదానం,ప్రజలవద్దకుపాలన,జన్మభూమి,పచ్చ దనం- పరిశు భ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రా సంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు, వాట్సాప్ గవర్నెన్స్ వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మకమార్పులుతెచ్చాయి. డ్వాక్రాసంఘాల విజయ గాథలు తెలుసుకోవడానికి దేశ, విదేశీ ప్రముఖులు రాష్ట్రాన్ని సందర్శించారు.ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన

- తరువాయి 2లో..





# స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన

**- ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప**

**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పురపాలక సంఘంలో శనివారం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రకార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్రపై నెలలో మూడవ శనివారం ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా ఈ నెల ఇ-వ్యర్థాల సేకరణ రీసైకిలింగ్, ఇ-వేస్ట్ సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి రెడ్యూస్,రీసైకిల్,నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ ర్యాలీ పెద్దాపురం పట్టణంలో కొనసాగి, ప్రజలకు ఇ-వ్యర్థాలసేకరణపై అవగాహన

- తరువాయి 2లో..

# భక్తజనంతో
# పులకించిన వాడపల్లి క్షేత్రం





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమల కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి క్షేత్రం శనివారం భక్త జనంతో పులకించింది. రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ శ్రీనివాస సిద్విలాస అంటూ స్వామి వారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకున్నారు.ఆలయ పరిసరాలన్నీ భక్తుల గోవింద నామస్మరణతో ప్రతిధ్వనించింది. ఏడుశనివారాల నోములు నోచే భక్తులు మొక్కుబడులు తీర్చుకున్నారు.స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజనం, మంత్రపుష్పం, పుణ్యా వచనం,కళ్యాణంవంటి కార్యక్రమాల ను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం

- తరువాయి 2లో..

# ఈ-పాస్ పరికరం ద్వారా
# చెక్ పోస్టు వద్ద డిజిటల్ వసూళ్ళు

**- జిల్లాలో పైలట్‌గా ఆరు వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చెందిన 12 చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటుకు చర్యలు**

**- ప్రజా ప్రతినిధులు సమక్షంలో డిజిటల్ సేవలు ప్రారంభించేందుకు కార్యాచరణ - కలెక్టర్ ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీఅధ్వర్యంలో ఏర్పాటు చేసిన పన్నుల వసూళ్ల ను (ఆశీలు) ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్ విధానంలో చేపట్టేందుకు పైలట్ ప్రాజెక్టు కు శ్రీకారం చుట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో ఎస్‌బిఐ సేల్స్ ఎక్జిక్యూటివ్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించే చెక్ పోస్ట్ వద్ద "ఈ పోస్ "యంత్రాలను ఏర్పాటు చేసి ఆశీలు వసూళ్లు పూర్తి స్థాయిలో డిజిటల్ విధానంలో నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకోసం అన్ని చెక్ పోస్ట్‌ల వద్ద తగిన సంఖ్యలో ఆయా ఈ పోస్ పరికరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 12ఏఎమ్‌సీ చెక్‌పోస్టు వద్దసెస్‌వసూళ్లను నగదురూపం లో కాకుండా డిజిటల్ పేమెంట్ ప్రక్రియను చేపట్టి ఒకేసారి ప్రారంభించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలోనే ఈ తరహాలో తొలిసారిగా మన జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగాప్రప్రథమంగా ప్రారంభించుకునీ, వీటి ఫలితాలు ఆధారంగా రాష్ట్ర వ్యాప్తంగా అమలుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని వెల్లడించారు.ఆర్థిక పరమైన లావాదేవీల్లో అక్రమాలకు



అవకాశం లేకుండా ఈమేరకు ప్రతిపాదన చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు.డిజిటల్ నగదు చెల్లింపులని నేరుగా ప్రభుత్వ ఖాతాకు జమ చేయడం జరుగుతుందని, అందువల్ల టోల్ గేట్ వద్ద ఆర్థిక అక్రమాలకి చెక్‌పెట్టడంసాధ్యంఅవుతుందని తెలిపారు. తీసుకుని వెళుతున్న సరుకు, వాటి వివరాలు అనుగుణంగా ఆశిలు విధించి, వాటిని డేటా ఎంట్రీ చేయడం ద్వారా

- తరువాయి 2లో..

# రన్ ఫర్ జీసస్ విజయవంతం...




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సర్వమానవాళిని విమోచించుటకు పరమ నుండి భువికి దిగివచ్చి శాంతి సందేశాలు అందించి సిలువలో ప్రాణం పెట్టి మూడవ దినమున తిరిగి లేచిన వ్యక్తి యేసు క్రీస్తు అని సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ టి బ్లెస్సింగ్ అన్నారు. శనివారం ఉదయం పాస్టర్ బ్లెస్సింగ్ అధ్యక్షతన సామర్లకోట సిబియం హైస్కూల్ నుంచి బ్రౌన్ పేట సెంటర్ మీదుగా పాత పోలీస్ స్టేషన్,బళ్ళ మార్కెట్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్ ,స్టేషన్ సెంటర్,మఠం సెంటర్, మెహర్ కాంప్లెస్, ప్రభుత్వ ఆసుపత్రి సెంటినరి బాప్టిస్ట్ చర్చి వరకు రన్ ఫర్ జీజస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ రన్ ఫర్ జీజస్ లో ముఖ్య అతిధిగా సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజస్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ టి బ్లెస్సింగ్, కార్యదర్శి పాస్టర్ కె.జయబాబు, ట్రెజరర్ పాస్టర్ వై కరుణ కుమార్, ఉపాధ్యక్షులు రెవ పి.తిమోతి , రెవ డా. వి. జాన్ , రెవడా పి. ఆనంద్ బాబు , రెవ యం ఎ జేమ్స్ , రెవ పి విజయ్ బాబు, ఎస్. శైలాస్, రెవ వై రాము మోజస్, రెవ కిరణ్ బాబు , రెవ జె. జయరాజ్, రెవ కరుణానిధి, రెవ %ూ%.పాల్, రెవ చంటి , రెవ సత్యనందం రెవ సామ్యూల్ రాజ్, రెవ బన్ను ప్రసాద్, సత్యనాగరాజ్,దైవజనులు పెద్దలు నాయకులు వివిధ సంఘాల నుండి భారీ ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్‌లో టైలర్ కుమారుడికి ఆల్ ఇండియా 1369వ ర్యాంకు

**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మకంగా జరిగే జేఈఈ మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక గ్రామానికి చెందిన పేరూరి హేమ దుర్గా రామసురేష్ ఆల్ ఇండియా 1369వ ర్యాంకు సాధించాడు.చెముడులంక జిల్లా పరిషత్తు హైస్కూల్లో 10వ తరగతి చదివిన ఈ విద్యార్థి రాజమహేంద్రవరం చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదివాడు.అరుదైన ఈ ర్యాంకు సాధించడం ద్వారా రామసురేష్ దేశంలో గల 31 ఎన్ఐటి కళాశాలలో సీటు పొందే అర్హత సాధించాడు.

తల్లిదండ్రులు రవి,దేవి లు టైలరింగ్ పనిచేస్తూ కుమారుడిని చదివించారు. టిప్ టాప్ టైలర్ గా లంక గ్రామాలలో ఈ దంపతులు గుర్తింపు పొందారు. పేద కుటుంబానికి చెందిన రామ సురేష్ ఆలిండియా స్థాయిలో 1369వ ర్యాంకు సాధించడం పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావు,ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతామాలక్ష్మి రాంబాబు,చెముడులంక సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, ఎంపీటీసీ తమ్మన భాస్కరరావు, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ



మాజీ చైర్మన్ దూలం రామలింగేశ్వరరావు తదితరులు అభినందనలు తెలిపారు.

# ఓదూరి వారి పెళ్లిసందడిలో సందడి చేసిన మంత్రి దుర్గేష్





**పెరవలి,మేజర్‌న్యూస్ :** సమయంతో పరుగు పెడుతూ ఎవ్వరు ఏ ఫంక్షన్కు పిలిచిన మిస్ అవ్వకూడదని ఉద్దేశంతో పిలిచిన ప్రతి ఒక్కరి ఇంట్లో కార్యక్రమాలకు హాజరవుతూ ఉండే రాష్ట్ర పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముక్కామల పంచాయతీ జనసేన వార్డు మెంబర్ ఓదూరి నరసింహస్వామి కుమారుడి పెళ్లి సందడిలో ప్రత్యేక ఆకర్షణగా సందడి చేశారు. ఏప్రిల్ 18వ తేదీ శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలో జరిగిన ఓదూరి నరసింహస్వామి కుమారుడు శ్రీహరిబాబు.. దేవిశ్రీల పెళ్లి సందడికీ విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ మంత్రి దుర్గేష్‌తో ఫోటోలు తీసుకోవడానికి ఉత్సాహపడగా మంత్రి దుర్గేష్ వారందరి కోరికను మన్నించి అందరితో సరదాగా గడుపుతూ వారితో ఫోటోలకు ఫోజులిస్తూ సందడిగా గడిపారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ పెరవలి మండలంలో జనసేనకు చెందిన పంచాయతీ వార్డు మెంబర్లలో పార్టీకి అంకితభావంతో పనిచేసే ముక్కామల పంచాయతీ వార్డు మెంబర్ ఓదూరి నరసింహ స్వామి ఒకరని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దారి చూపే దార్శానికుడు చంద్రబాబు

మొదటిపేజి తరువాయి

మహిళా ఆర్థిక స్వావలంబన గురించి బ్రిటన్ పార్లమెంటులో ప్రత్యేకంగా ప్రస్తావించారని గుర్తుచేశారు. కీ.శే. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెబితే వారిలోని ఆత్మవిశ్వాసాన్ని, ప్రతిభా పాటవాల్ని ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన నాయకుడిగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. గతంలో సీఎంచంద్రబాబునాయుడు సినిమాటోగ్రఫీకి మంత్రిగా పనిచేస్తే అదే శాఖకు తాను ప్రస్తుతం మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం సంతోషంగాఉందన్నారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించి దేశరాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో దెబ్బతిన్న వ్యవస్థల్ని గాడిన పెట్టి, రాష్ట్రాన్ని పునర్నిర్మించాల్సిన బృహత్తర బాధ్యత చేపట్టడం, తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడం వంటి కీలక బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా మంత్రి కందల దుర్గేష్ పేర్కొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రపై అవగాహన

మొదటిపేజి తరువాయి

కల్పించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రంధి సత్యనారాయణ,తూతిక రాజు,జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు, పలువురు కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, టిపిఓ చింతా ఫణికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఆదినారాయణ, మెప్మా సిఎంఎం భ్రమరాంబ, మెప్మాసిబ్బంది,మున్సిపల్‌సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భక్తజనంతో పులకించిన వాడపల్లి క్షేత్రం

మొదటిపేజి తరువాయి

నిర్వహించారు. స్వామివారిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సూర్య బ్యూరో కొమ్మన సతీష్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈయనకు ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందించారు.

శనివారం స్వామివారి ఆదాయం రూ.45 లక్షలు సమకూరింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు, ఎస్ఐ ఎస్.రాము, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఈ-పాస్ పరికరం ద్వారా చెక్ పోస్టు వద్ద డిజిటల్ వసూళ్ళు

మొదటిపేజి తరువాయి

ఈ పోస్ పరికరానికి డిజిటల్ స్లిప్ వొచ్చేలా సాంకేతిక పరిజ్ఞానం అనుసంధానం చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని బిక్కవోలు చెక్ పోస్ట్ వద్ద,రాజమండ్రి పరిధిలోని కాతేరు ,కొవ్వూరు ఏఎంసి పరిధిలోని కొవ్వూరు , సీతంపేట చెక్ పోస్ట్ లు,గోపాలపురం ఏఎమ్‌సి పరిధిలోని యర్నగూడెం,గోపాలపురం,నల్లజర్ల చెక్ పోస్ట్‌లు, నిడదవోలు ఏఎంసి పరిధిలోని పెరవలి , నిడదవోలు చెక్ పోస్ట్ లు వద్ద, రాజానగరం ఎ.ఎమ్.సికి చెందినరాజానగరం, సీతానగరం, కోరుకొండ చెక్ పోస్ట్‌ల వద్దఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. రైతులు పండించిన పంటలను ఇతర ప్రాంతాలకు తీసుకెళ్లేటప్పుడు, సరుకు రవాణా ఆధారంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆర్థిక వ్యవస్థకు గాడిలో పెట్టేందుకు డిజిటల్ సేవలు విధానంలో చర్యలు తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. రానున్న మూడునాలుగు రోజుల్లో ఈసేవలు అందుబాటులోకి తీసుకుని రావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏడి మార్కెటింగ్, ఎం.సునీల్ వినయ్, ఎల్‌డిఎమ్ డివి ప్రసాద్, ఎస్బిఐ జోనల్ సేల్స్ మేనేజర్ ఎన్.రాజేశ్ పాల్గొన్నారు.

# సొంత వైద్యం ప్రమాదకరం - డాక్టర్ కార్తీక్





కాకినాడ,మేజర్‌న్యూస్ : వైవాహిక జీవితం మరియు జీవన విధానంలో సొంత వైద్యాన్ని ఆచరించడం ప్రమాదకరమని కుసుమ హాస్పిటల్ డైరెక్టర్ కిడ్నీ అండ్ ఆండ్రాడ్ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ టి.వి.కె. కార్తీక్ హరీన్ అన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ సమావేశం క్లబ్ ప్రెసిడెంట్ సిస్లా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ కార్తీక్ ప్రోస్టేట్ అండ్ మెన్స్ సెక్సువల్ హెల్త్ అనే అంశంపై సుదీర్ఘంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అద్భుతంగా వివరించారు. ఈసమావేశానికి ఎన్నడు లేని విధంగా సభ్యులతో పాటు నగర ప్రముఖులు అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం.ముఖ్య అతిథిగా డాక్టర్ కార్తీక్ పాల్గొని ప్రోస్టేడ్ అండ్ మెన్స్ సెక్సువల్ హెల్త్ అనే అంశంపై ప్రసంగించారు. వైద్యులు సంప్రదించాలే తప్ప సొంత నిర్ణయాలు తీసుకుంటూ ప్రచారాలను నమ్మి సొంత వైద్యానికి అవకాశం కల్పిస్తే కొన్ని సమయాల్లో దుష్పరిణామాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు.

పురుషుల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా పొగ త్రాగడం, మద్యం సేవించడం వంటి వ్యసనాల నుండి దూరంగా ఉండాలని, నిత్యజీవితంలో ఆహార అలవాట్లను తప్పకుండా ఆచరించాలని డాక్టర్ కార్తీక్ సూచించారు. ప్రతిరోజు వ్యాయామము తప్పనిసరిగా చేయాలని మరియు సుమారు గంటపాటు నడక చేయడం ద్వారా పురుషుని ఇంద్రియ పటుత్వం పెరిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. పని ఒత్తిడి ఎంత ఉన్నప్పటికీ మానసిక ఆరోగ్యం సరిగా లేకపోతే మెంటల్‌గా ఎన్నో సమస్యలు ఎదురవుతాయని దానివల్ల భార్యాభర్తలలో అనేక పొరపొచ్చాలు సంభవించేందుకు అవకాశం ఉందని డాక్టర్ కార్తీక్ వివరించారు.

జన్యు సంబంధిత రుగ్మతల పరిష్కారానికి వైద్యుల సూచన ఎంతో అవసరమని, నేడు వస్తున్న గూగుల్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్ ల పరిజ్ఞానం అనుసరించడం ద్వారా ప్రమాదాలు సంభవించేందుకు ఎక్కువ ఆస్కారం ఉందని డాక్టర్ కార్తీక్ సున్నితంగా హెచ్చరించారు. నేడు వైద్య రంగంలో అధినాతన వైద్య విజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా పురుషులు సంతానోత్పత్తికి ఏ విధమైన ఇబ్బందులు లేకుండా పొందవచ్చని చెప్పారు. అనంతరం మూత్ర వ్యవస్థ వ్యాధుల శాస్త్రంపై సుదీర్ఘంగా ప్రసంగించారు.

జీవిత అలవాట్లను మార్పు చేసుకోవలసిన అవసరం నేడు ఉందని, పరిశుభ్రతను శరీరంలోని ముఖ్య ప్రదేశాలలో ప్రతిరోజు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యుల దగ్గర కౌన్సిలింగ్ తీసుకోవడం ద్వారా సమస్య పరిష్కారానికి ఎక్కువ అవకాశం ఉంటుందని, దీనిపై ఎటువంటి అపోహలు సందేహాలు వద్దని డాక్టర్ కార్తీక్ చెప్పారు.అనంతరం ప్రముఖ వైద్యుల బృందం రోటరీ పాస్ట్ టెస్టింగ్ గవర్నర్ డాక్టర్ ఎస్.వి.ఎస్.రావు, అసిస్టెంట్ గవర్నర్ ధన సాగర్ ప్రసాద్, డాక్టర్ టీవీ బాలకృష్ణ, డాక్టర్ నయన శ్రీరామ్, డాక్టర్ జి.ఎస్. ఎన్.మూర్తి, డాక్టర్ సతీష్, డాక్టర్ వాగ్దేవు, డాక్టర్ ముత్తా నవీన్, డాక్టర్ ప్రేమ్ చంద్ ప్రభుతులు డాక్టర్ కార్తీక్ ను ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి శ్రీకాంత్ దామెర, ప్రముఖ న్యాయవాదులు జీవీ కృష్ణ ప్రకాష్, నరహరిశెట్టి రవి కృష్ణ, డి.ఏ.ఎన్.ప్రసాద్ వర్మ, చార్మినార్ వర్మ, నల్లమిల్లి మాచారెడ్డి, చిరంజీవి రెడ్డి, సోనీ బుజ్జి, సుబ్రహ్మణ్యేశ్వరరావు, వడ్డాది ఆదిత్య, మమతా శ్రీనివాస్, లంక సాయిబాబు, ఉదయభాను, బదిరెడ్డి వెంకన్న, చందు, చెలికాని సూర్యారావు, చేయూత డాక్టర్ రవికుమార్, రోటరీ సెంట్రల్ పూర్వాధ్యక్షులు వాకచర్ల సూర్యం, డాక్టర్ గొడవర్తి సత్యమూర్తి, డాక్టర్ పరశురామ్, తాళ్లూరి రాజు, సత్య గ్రాఫిక్స్ ప్రసాద్ తోపాటు అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

# రవళి స్పిన్నర్స్ వద్ద స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం

**పెరవలి, మేజర్ న్యూస్ :** ఖండవల్లి రవళి స్పిన్నర్స్ వద్ద ఏప్రిల్ 19వ తేదీ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా రవళి స్పిన్నర్ కార్మికులు,సిబ్బంది కలసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనంతరం కర్మాగార వెలుపల రోడ్డుకు ఇరువైపులా చెత్తను తొలగించి శుభ్రపరిచారు.

పాదచారులకు ప్లాస్టిక్ వినియోగం ద్వారా వచ్చే అనర్థాలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మానవ వనరుల విభాగంఅధికారులు వీరస్వామి, సతీష్, సాంకేతిక సిబ్బంది సుబ్రహ్మణ్యం, వెంకటస్వామి, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన నేలపూడి స్టాలిన్ బాబు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రముఖ విద్యావేత్త, రచయిత, సీనియర్ నాయకులు నేలపూడి స్టాలిన్ బాబు ఇటీవల వైఎస్ఆర్సిపి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన కొత్తపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డిని శనివారం రావులపాలెం పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరు కొద్దిసేపు ముచ్చటించారు, అనంతరం శాలువా తో అధ్యక్షులు జగ్గిరెడ్డిని సత్కరించి తాను రచించిన దామోదర్ సంజీవయ్య చరిత్ర పుస్తకాన్ని జగ్గిరెడ్డికి అందజేశారు.

స్టాలిన్ బాబు గతంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసి 2019 సార్వత్రిక ఎన్నికల్లో పి గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా నాటి వైఎస్ఆర్సిపి అభ్యర్థి కొండేటి చిట్టిబాబుపై పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2024 ఎన్నికల ముందు నితిన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపి ఆహ్వానం మేరకు పార్టీలో జాయిన్ అయ్యారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని పార్టీని బలోపేతం చేసేందుకు సహకరించి 2029లో గెలుపే లక్ష్యంగా పనిచేసేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. అలాగే వైఎస్ఆర్సిపి జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు మిండగుదిటి శిరీష్ కూడా కలిసినవారిలో ఉన్నారు.

## స్వర్ణ ఆంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వభరత్




**చింతూరు,మేజర్‌న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు ఐటీడీఏ కార్యాలయం నుండి ర్యాలీగా చింతూరు అంబేద్కర్ సెంటర్ వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అనే నినాదంతో వచ్చి మానవహారం నిర్వహించారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను మండల కేంద్రంలోని సేకరించి వాటిని రీసైక్లింగ్ కొరకు పంచాయతీ శాఖకు అప్పగించారు.అనంతరం ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వలన కాలుష్యం, నీరు కాలుష్యం అయ్యి మానవ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది అన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ఇళ్లల్లో ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను పంచాయతీ కార్యాలయంలో అప్పగించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సామర్లకోట సబ్ స్టేషన్‌లో స్వర్ణ ఆంధ్రా.. స్వచ్ఛ ఆంధ్రా



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్రా..స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం నిర్వహించారు..ముందుగా స్వచ్ఛ ఆంధ్రా గురించి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం సబ్ స్టేషన్ ఆవరణ అంతా క్లీన్ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో %ూణజు% కిరణ్,%ూజు% పి .రమేష్ కుమార్ తదితర విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**– వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసి యున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,05, 730/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.58,801/-లు, కేశఖండన ద్వారా రూ.7,040/-, తులాభారం ద్వారా రూ.750/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.19,275/- మొత్తం రూ.2,91,596/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ తుని మండలం, రాజుపేట గ్రామస్థులు అల్లు రామకృష్ణ, అరుణ దంపతులు శ్రీ స్వామి వారికి 2 కెజిల 690 గ్రా.ల వెండిని సమర్పించారని ఇఓ తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

– స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర జిల్లా ప్రత్యేక అధికారి జి.వీర పాండ్యన్



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు పర్యావరణ పరిరక్షణ ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం పిఠాపురం శ్రీబాదం మాధవరావు ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాలలో జరిగింది. ఈ–వ్యర్థాలువల్ల కలిగే అనర్థాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో... జిల్లా ఇన్చార్జి అధికారి జీ వీరపాండ్యన్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్. వర్మ, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు, పాడా పీడీ ఎ.చైత్రవర్షిణి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని పాఠశాల ఆవరణంలోనిపరిసరాలను శుభ్రంచేశారు. ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ వ్యర్థాలతో కలిగే దుష్పరిణామాలనువివరిస్తూపాఠశాల విద్యార్థులు వేసిన రంగోలిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ–వ్యర్థాలు అంటేఏమిటి...?ఈ–వ్యర్థాలు పర్యావరణంపై చూపిస్తున్న ప్రభావం, ప్రకృతి సహజంగా వచ్చినఇంధన వనరులను ఏవిధంగా వినియోగించుకుంటే భవిష్యత్ తరాలకు అందించవచ్చు అనే అంశాలపై విద్యార్థులతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా ఇన్చార్జి అధికారి జీ. వీరపాండ్యన్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గత మూడు నెలలుగా ఒక్కొక్క అంశంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం జరుగుతుందని, ఏప్రిల్ నెల మూడవ శనివారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై గ్రామస్థాయి నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గత 35 సంవత్సరాల క్రితం ఇంత ఎక్కువగా ఎలక్ట్రిక్ వస్తువులు వినియోగం ఉండేది కాదని, నేడు ప్రతి చిన్న అవసరానికి ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులపై విరివిగా ఆధారపడుతున్నామని, ఈ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి తీవ్ర స్థాయిలో ముప్పు పొంచి ఉందన్నారు. ఏసీ, రిఫ్రిజిరేటర్, టీవీ, సెల్ ఫోన్, కంప్యూటర్ వంటి ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను శాస్త్రీయ పద్ధతిలోని డిస్పోజల్ చేయాలని, ఈ అంశాలపై విద్యార్థులు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణ ఆంధ్ర స్ఫూర్తితో స్వచ్ఛ కాకినాడ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వరసగా నాలుగో నెల జిల్లా వ్యాప్తంగా ఈ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టడం జరుగుతుందన్నారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు మన గృహాల్లో ఉంచుకోవడం ద్వారా తెలియకుండానే అవి మన ఆరోగ్యంపైన పర్యావరణం పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తున్నాయని ఆయన తెలిపారు. తమ గృహాల్లోని నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులను మున్సిపల్, గ్రామపంచాయతీ అధికారులకు అందజేయాలని కోరారు. పిఠాపురం మాజీ శాసనసభ్యులు ఎస్వీఎస్ఎన్ వర్మ, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాసు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, రంగోలి క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జిల్లా ఇన్చార్జి అధికారి, జిల్లా కలెక్టర్ ఇతర ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో 928 మార్కులు సాధించిన దీప్తి గ్రేస్‌ను సత్కరించి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల నుంచి యోగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ.శ్యామ్ బాబు, కన్స్యూమర్ ఫారం మెంబర్ శుసి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

– కలెక్టర్ ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసే క్రమంలో సాంకేతిక నిపుణులు అధ్వర్యంలో అధికారులతో కూడిన ఎక్సపెర్ట్ కమిటి క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి, ఆ మేరకు త్వరితగతిన పనులను పూర్తి చేసేందుకు సాంకేతిక పరమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియ చేశారు. శనివారం కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో ఇరిగేషన్ రెవిన్యూ, వ్యవసాయ అధికారులతో కలెక్టరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, నిడదవోలు రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. రూ. 10 వేల కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ వలన తూర్పు గోదావరి జిల్లా కు ఎంతో ప్రయోజనం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే సమన్వయ శాఖల, సాంకేతిక నిపుణులతో కూడిన అధికారుల బృందం వాస్తవ పరిస్థితిని అంచనా వేసి నివేదిక అందచెయ్యాలని తెలిపారు. ఇందుకు సాంకేతిక పరమైన అంశాలపై సమగ్ర నివేదిక అంద చెయ్యాలని పేర్కొన్నారు. ఆర్డీవో , రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు , ఎస్ ఈ ఇరిగేషన్ , జిల్లా వ్యవసాయ అధికారి లతో సమీక్ష చేస్తూ , అభిప్రాయాలు పరస్పరం అందిపుచ్చుకోవడం , నోడల్ ఏజెన్సీస్ బృందం సభ్యులతో చర్చించి, క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి నివేదిక అందచేయాలని పేర్కొన్నారు. ఎర్ర కాలువ వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రమాదం నేపథ్యం లో పరిష్కారం కోసం అధికారులు ఇచ్చే సూచనలను అనుసరించి జిల్లా మంత్రి వర్యులుతో చర్చించి, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వంకు నివేదిక అందజేయ నున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత, ఇరిగేషన్ ఎస్ ఈ కే. గోపీనాథ్, ఈఈ ఎం.సుబ్రమణ్యం, ఎర్రకా లువ డిఈ కే.రమేష్2, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ర్యాలీ



**ఏలేశ్వరం, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రప్రదేశ్‌లో భాగంగా ఈ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమం చేపట్టినట్లు నగర కమిషనర్ ఎం సత్యనారా యణ వెల్లడించారు. శనివారం ఏలేశ్వరం నగరం పంచాయతీ నుండి సచివాలయాలు ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ఈ మేనేజ్మెంట్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లకుండా తగు చర్యల్లో భాగంగా ఈ వేస్ట్ మేనేజ్మెంట్ కార్యక్రమం చేపట్టామన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి అక్కడనుండి ర్యాలీగా సచివాలయాలు చేరుకొని అవగాహన చేపట్టారు. అలాగే సుమారు 26 కిలోల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కార్యాలయం సిబ్బంది, సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్ 9552300009 పై అన్ని వర్గాల ప్రజల్లో అవగాహన కల్పించండి

– ప్రజలకి మరింత చేరువగా చేస్తూ వాట్సాప్ గవర్నెన్స్
– మంత్రి కందుల దుర్గేష్, కలెక్టరు ప్రశాంతి, ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మరింతగా ప్రజలకు చేరవేసే క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ద్వారా వాట్సాప్ గవర్నెన్స్ 95523 00009 నెంబర్ ను అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందనీ రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక వైటీసి ప్రాంగణంలో స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో వాట్సల్ గవర్నెన్స్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రజలకి అందచేస్తున్న వివిధ పౌర సేవలు మరింతగా చేరువ చేసే క్రమంలో వాట్సాప్ గవర్నెన్స్ “95523 00009” నెంబర్ ద్వారా తీసుకుని రావడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈరోజు ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరి సెల్ ఫోన్లలో వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 95523 00009 ను తప్పనిసరిగా ఫీడ్ చేసుకుని మాత్రమే ఇళ్ళకి వెళ్లాలని కోరారు. ప్రభుత్వం అందచేస్తున్న అన్ని రకాల సేవలు మీ సెల్ ఫోన్లు ద్వారా పొందవచ్చు అని తెలిపారు. గతంలో పౌర సేవలు బర్త్, కుల, నివాస తదితర అంశాలకి చెందిన ధ్రువపత్రాల కోసం ఈ సేవా కేంద్రాలకు , సచివాలయా లకు వెళ్లవలసి వొచ్చేదన్నారు. ఇప్పుడు ఆ సేవాలు అన్ని కూడా మీ చేతిలో ఉన్న సెల్ ఫోన్ ద్వారా సేవలు అందించడం జరుగుతోందని వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతులు మీదుగా వాట్సాప్ గవర్నెన్స్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేతన్ గార్గ్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో ‘స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతీ నెలా 3వ శనివారం నిర్వహిస్తున్న ‘స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమాన్ని జెఎన్‌టియుకె ప్రాంగణంలో శనివారం ఉదయం జెఎన్‌టియుకె మరియు యుసిఇకె ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర యూనివర్శిటీ నోడల్ ఆఫీసర్ & ఎన్‌ఎస్‌ఎస్ కో–ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్ రావు విచ్చేయగా అతిథులుగా ఐటి & ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొ.ఏఎస్ఎన్.చక్రవర్తి, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.జివిఎస్ఆర్.దీక్షితులు విచ్చేశారు.ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ నెలా 3వ శనివారం పరిశుభ్రతాకార్య క్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ కోసం ఇ–వ్యర్థాల (ఉప యోగంలోలేని ఎలక్ట్రానిక్ వ్యర్థాలు)ను సేకరిస్తున్నా మన్నారు. స్వర్ణాంధ్ర –స్వచ్ఛాంధ్ర యూనివర్శిటీ నోడల్ ఆఫీసర్ డా.జి. శ్యామ్‌కుమార్ మాట్లా డుతూ ఈ కార్యక్రమంలో భాగంగా యూనివర్శిటీ మరియు కళాశాల లోని వివిధ విభాగాలలోని 300 కేజీలఇ–వ్యర్థాలను సేకరించి శాస్త్రీయ పద్ధతిలో నిర్మూలించేందుకు (సైంటిఫిక్ డిస్పోజల్) ఐటి & ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డెవలప్‌మెంట్ డైరెక్టరేట్‌కు అందించడం జరిగిందన్నారు. స్వర్ణాం ధ్ర–స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో భాగస్వాములవడం ద్వారాపర్యావరణాన్ని పరిరక్షించడంలో మన వంతు పాత్ర పోషించడంతో పాటు ప్రకృతి సంపదను, పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్ర మంలో యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) ప్రొ.జివిఎస్ ఆర్.దీక్షితులు, జెఎన్‌టియుకె & యుసిఇకె ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్స్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.రమణాజీ, ఎంవిఎస్‌వి. కిరణ్మయి, డా.పి.వీరలక్ష్మి,ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరణ రీసైక్లింగ్ పై అవగాహన



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సరైన రీతిలో పారవేయక పోవడం వల్ల భూమాత, మానవుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని కోనసీమ జిల్లా ప్రత్యేక అధికారి పటాన్ శెట్టి రవి సుభాష్ తెలిపారు. శనివారం ఆలమూరు గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సేకరణ రీసైక్లింగ్ ఇతి వృత్తంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుండి సంపద తయారీ కేంద్రం నందు తడి పొడి చెత్త సేకరణ ప్రాసెసింగ్ విధానాలపై అవగాహన పెరగాల్సి ఉందన్నారు ఎలక్ట్రా నిక్ వస్తువులు పాడైన సందర్భంలో ఎవరైనా ఆ పరికరాన్ని రిపేరు చేయగలరు లేదో చూడాలన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి పారిశుద్ధ్య కారంక్రమాల పట్ల ఎక్కువ మొక్కు చూపుతున్నారని పారి శుద్ధ్య వ్యవస్థ మెరుగు పడినట్లయితే ప్రజలు మరింత ఆరోగ్యవం తమైన జీవనాన్ని వెలుబుచేందుకు అవకాశాలు మెరుగ వుతాయన్నారు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ కేంద్రానికి తప్పని సరిగా తరలించాలన్నారు. రీసైకిలింగ్కు ఉపయోగపడే పరికరాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. సరికొత్త సాంకేతిక పరికరాన్ని కొనుగోలు చేయడానికి బదులు పాత ఉత్పత్తుల విని యోగాన్ని కొనసాగించాలన్నారు. ఈ వ్యర్థాలు ఉత్పత్తి అయ్యే ప్రదేశాలు అనగా ఇంటి నుండి కంప్యూటర్ టీవీ రేడియో మొబైల్ ఫోన్లు వాషింగ్ మెషిన్లు మైక్రో ఓవెన్సు, సి డి ప్లేయర్లు ఫ్యాన్లు ఆసుపత్రి నుండి కంప్యూటరు, మానిటర్లు ఈసీజీ మైక్రో స్కోప్ ఇంక్యుబేటర్ కార్యాలయాల నుండి కంప్యూటర్లు గ్రాఫిక్ కార్డులు ఫ్యాక్స్ మిషన్లు జిరాక్స్ మిషన్లు పాడైన ఫ్యాన్లు లైట్లు ఏసీలు ప్రైవేట్ సంస్థల నుండి బాయిలర్లు మిక్సర్లు సిగ్నల్ జనరేటర్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలుగా భావించాలన్నారు ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సరైన యాజమాన్య నిర్వహణ పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి పర్యావరణానికి ఎంతో హాని కలిగిస్తాయని తెలిపారు. కాలం చెల్లిన, చెడిపోయిన ఎలక్ట్రానిక్ వ్యర్థాలకు మెరుగైన నిర్వహణ లేని పక్షంలో వాటి ద్వారా హానికర పదార్థాలు వెలువడి పర్యావరణానికి హాని కలిగిస్తాయన్నారు ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలు మానవ జీవన విధానాన్ని సుఖ మయం చేశాయనడంలో సందేహం లేదని. అయితే పరికరాలు, ఉపకరణాలు కాలం చెల్లిన పిదప వాటిని బయట పడేయవలసిందే తప్ప విని యోగదారులకు వీటి వలన ఎలాంటి ఉపయోగం లేదన్నారు ఈ వ్యర్థాలలో మనకు హాని కలిగించని రాగి, బంగారం, వెండి, ప్లాటినం, వంటి లోహాలు, ఉంటాయని ఈ – వ్యర్థాలు సరైన యాజ మాన్య నిర్వహణ పద్ధతిలో శుద్ధి చేయకపోతే మానవునికి పర్యావరణానికి ఎంతో హానీ కలిగిస్తా యన్నారు ఈ ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఎక్కువ మోతాదులో వుండే రసాయనాలు మూత్రపిం డాలు, క్యాన్సర్ నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతాయన్నారు చిన్నారుల ఎదుగుదలను అడ్డుకొని మెదడు వ్యాపు వ్యాధికి దారితీస్తున్నారు కణజాలాన్ని నాశనం చేసి గుండె, కాలే యాన్ని దెబ్బ తీస్తుందన్నారు మహిళ ల్లో పిల్లల్ని కనే సామర్థ్యాన్ని దెబ్బ తీస్తుందన్నారు. ఇ–వ్యర్థాలు వేడెక్కినప్పుడు అందులో ఉండే విషపూరిత రసాయనాలు వాతావరణంలోకి విడుదల అయ్యి తద్వారా శ్వాస కోస వ్యాధులు ఇబ్బడి ముబ్బడిగా పెరుగు తాయన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ప్రసంగిస్తూ ఇ– వ్యర్థాలు నేరుగా భూమ్మీద పడేస్తే ఆయా ప్రాంతాలు విషపూరిత వ్యర్థాలు రసాయనాలతో నేల, నీటికి దుష్ప్రభావం కలిగిస్తాయని ఈ ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వాతావరణానికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా రీసైక్లింగ్ కు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు జాతీయ కాలుష్య నియంత్రణా మండలి సూచించే పద్ధతులను పాటించాల న్నారు ఈ–వెస్ట్ నిర్వహణ ప్రాముఖ్యత గురించి ప్రచారం చేయడం, ఇ–వ్యర్థాలను ఇతర వ్యర్థాలతో కలిపి పార వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం, రీసైక్లింగ్ యూనిట్లు పెట్టే సంస్థలకు ఆర్థిక సహాయం అందించడం, పునర్వినియోగ పరచదగిన ఉత్పత్తులను ప్రోత్సహించడం పర్యా వరణహితమైన ఉత్ప త్తులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు ఇ–వ్యర్థాల రీసైక్లింగ్‌ను సమర్థ వంతంగా నిర్వ హించి పర్యావరణం కాపాడు కోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేస్తూ స్వర్ణాంధ్ర ఏ2047 నాటికి స్వచ్ఛ్ ఆంధ్ర గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవో పి శ్రీకర్ డిపిఓ శాంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం




**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పర్వదినాలను పురస్కరించుకుని ఆలమూరు మండల పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శనివారం రన్‌ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆలమూరు పెంతెకోస్తు చర్చి దగ్గర నుంచి వినాయకుడి గుడి సెంటర్ వరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కె.ఎలీషారాజ్,సెక్రటరీవై సత్యానందం,ట్రెజరర్ ఎన్.లార్సెన్ పాల్, కెసుందర్‌తో పాటుగా ఫెలోషిప్ సభ్యులు, పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజంగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**– స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ రహిత సమాజంగా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మండల ప్రత్యేక అధికారి అంబేద్కర్ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా శనివారం మండలంలోని జడ్డంగి, రాజవొమ్మంగి గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాలుపై ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీవో యాదగిరిశ్వర రావు ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, పలు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశు భ్రతతో పాటు వీధులు గ్రామాలు పరి శుభ్రంగా ఉండేలా సహకరించాలని ఆయన కోరారు. గ్రామంలో పరిశుభ్రత పై ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలనిప్లాస్టిక్ వర్థాలను, పాడై పోయినాఎలక్ట్రానిక్ పరికరాలను గ్రామ సచివాలయం, ఎంపీడీవో కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం వద్ద అందచేసినట్లయితే వాటిని రీసైక్లింగ్కు పంపడం జరుగుతుందని ఎంపీడీవో యాదగిరేశ్వరరావు అన్నారు. మండలంలో స్వచ్ఛతకార్యక్రమంనిరంతరం కొనసాగుతుందని ,గ్రామాల్లో ప్లాస్టిక్ వాడకం తగ్గించడం పై అవగాహన కల్పిస్తున్నామని తాసిల్దార్ సత్యనారాయణ అన్నారు. గ్రామాల్లో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించామని ఎంపీపీ వెంకటలక్ష్మి, జడ్పిటిసి జ్యోతిఅన్నారు. నేషనల్ హైవేఅధికారులు రాహదారులువెంటపరిశుభ్రతను పాటించేం దుకుచర్యలు తీసుకుంటామన్నారు. రాజవొమ్మంగి గ్రామ సచివాలయం వద్ద గ్రామ సర్పంచ్ గొల్లపూడిరమణి,జడ్డంగిలో గ్రామ సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, నాయకులు గణజాల తాతారావు, సింగిరెడ్డి రామకృష్ణ, దాట్ల వెంకటేశ్వర రాజు,రవి, మరిచర్ల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు. అలానే స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉషా రాణిఅధ్వర్యంలో సిబ్బంది రహదారి వెంబడి అటవీ ప్రాంతంలో స్వర్ణఆంధ్ర–స్వచ్ఛఆంధ్రలో భాగంగా స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు.

## ప్రజలంతా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర సాధించే లక్ష్యంలో ఎలక్ట్రానిక్ వెస్టేజ్‌ను రీసైక్లింగ్ కు ప్రజలు సహకరించాలని జిల్లా పంచాయతీ కార్యాలయ ఏవో ఎన్ సుబ్బారావు పిలుపునిచ్చారు. ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో జగ్గంపేటలో జగ్గంపేట పంచాయతీ అధికారి జి. శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పంచా యతీ కార్యాలయ ఏవో ఎన్ సుబ్బారావు, జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దార్ జేవియర్ రమేష్, ఈవో పిఆర్‌డి భాస్కరరావు, ఏపిఎం ప్రశాంతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగ్గంపేటలోని తాసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్,ఇతర మండల కార్యాలయాల వద్దకు వెళ్లి ఈ వెస్టేజ్ ను సేకరించారు. పలుచోట్ల డీప్ క్లీనింగ్ నిర్వహించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను, జగ్గంపేట మెయిన్ రోడ్డు పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వేస్టేజ్ డిస్పోసల్ తమ బాధ్యతగా స్వీకరించి ప్రజల ఆరోగ్యం పర్యావర ణానికి కృషి చేయాలని కోరారు. ఈ వేస్టేజ్‌కు వల్ల ఆరోగ్యం, పర్యావ రణానికి కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు.

## ఫైలేరియా పేషెంట్స్‌కు నిత్యవసరాలు పంపిణీ



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కానూరు గ్రామ పంచాయతీ ఏరియాలో ఏప్రిల్ 19వ తేదీ శనివారం ఫైలేరియా పేషెంట్స్‌కు సచివాలయం1 పరిధిలో 7 పందికి, సచివాలయం 2 పరిధిలో 15 మంది ఫైలేరియా పేషెంట్స్‌కి టవల్,సబ్బు,ఆయింట్మెంట్,మగ్,టబ్ జిల్లా వైద్యశాఖ అధికారి కార్యాలయం నుండి వచ్చిన వాటిని కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణచందు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఏఎన్ఎంలు వెంకాయమ్మ, ప్రశాంతి ఆశ వర్కర్లు పార్వతి, ద్వారక పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములకు పటిష్ట భద్రత ఏర్పాటుకు ఆదేశాలు



**ముమ్మడివరం,మేజర్‌న్యూస్:**ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎం) గోదాముకు పటిష్ట భద్రత చేయాలని పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి తెలిపారు. శనివారం స్థానిక ఎయిమ్స్ కళాశాల మూడో అంతస్తులో భద్రపరిచిన ఈవీఎం, వీవీ ప్యాట్ గోదాముకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు సీల్లు తాళాలు నెలవారీ సాధారణ తనిఖీ లో భాగంగా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరిక రాలు తదితరాలను పరిశీలించడం జరిగింద న్నారు. పోలీసు సిబ్బంది 24%ఇ%7 అప్రమత్తంగా ఉండాలని ఆమె ఆదేశిం చారు. అనంతరం పర్య వేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గ దర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటి కప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పి స్తున్నట్లు వెల్ల డించారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బ ంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డి ఆర్వో వెంట ఉప తాసిల్దార్లు శివరాజ్ గణపతి కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది ఉన్నారు.

# ఎపిఎన్‌జిజివో జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం




**కాకినాడ,మేజర్‌న్యూస్:** ఎ.పి.ఎన్.జి.జి.ఓ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా 'జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశం' శనివారం కాకినాడ ఎన్.జి.జి.ఓ హోంలో జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామమోహనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమవేశం నందు పిఆర్‌సి చైర్మన్‌ను వేసి ఐఆర్ ను వెంటనే చెల్లింపు గురించి, ఓపిఎస్ అమలు గురించి, హెల్త్ కార్డు మరియు పెండింగ్‌లో ఉన్న డిఎ బకాయిలు, మరియు ఈఎల్ యొక్క ఎన్‌క్యాష్‌మెంట్ మొదలైన వాటి గురించి చర్చించడం జరిగినది. ఈ డిమాండ్స్ నెరవేరకపోతే రాష్ట్ర కార్యవర్గం పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమనికి వెళ్ళుటం జరుగుతుంది అని, దానికి అన్ని యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శిలు మరియు కార్యవర్గ సభ్యులు సిద్దంగా ఉండాలి అని అన్నారు. మరియు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా శాఖ ఖాళీగా ఉన్న పోస్టలను జిల్లా ఉపాధ్యకులు (మహిళా)-1, జిల్లా కార్యనిర్వహణ కార్య దర్శి -1, జిల్లా సంయుక్త కార్యదర్శి -2 ఈ సమావేశం నందు పూర్తి చేయుడం జరిగింది. ఈ సమావేశంనకు పరిశీలకులగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వి.రమణ, రాష్ట్ర సమాచార కార్యదర్శి జానకి హాజరైనారు మరియు ముఖ్య అతిధిగా ఏ.పి.ఎన్.జి.జి.ఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసు పాల్గొన్నారు. నూతనంగా కో-ఆప్షన్‌లో జిల్లా ఉపాధ్యక్షురాలు (మహిళ)గా ఎస్.విజయ భారతి (మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్), జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వై.రామకృష్ణ (స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్), జిల్లా సంయుక్త కార్యదర్శిగా (1) టి.చార్లెస్ పాల్ (మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్), (2) వి.శశి కుమార్ (ట్రెజిరి డిపార్ట్మెంట్) లను ఏకగ్రీవముగా ఎన్నుకోవడమైనది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ వచ్చి ఎ.పి.ఎన్.జి.జి.ఓ సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపేరు, అనంతరం వారికి సన్మాన కార్యక్రమం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తరుపున చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎన్.జి.జి.ఓ సంఘం జిల్లా కార్యదర్శి పేపకయాల వెంకటకృష్ణ, సహాధ్యక్షులు మట్టపర్తి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తి బాబు, సరేళ్ళ చంద్రరావు, పాండురంగారావు, జిల్లా కోశాధికారి వై.పద్మ మీనాక్షి మరియు 21 యూనిట్స్ అధ్యక్షులు, కార్యదర్శిలు, రాష్ట్ర మహిళా విభాగం జిల్లా కన్వీనర్ దేవి మరియు పూర్వపు అధ్యక్షులు ఆచంట రామరాయుడు, బూరిగ ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతతో ఆరోగ్యం



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** వ్యర్థాలతో పర్యావరణానికి పెను ముప్పు పొంచి ఉందని మనమందరం పరిసరాలు పరిశుభ్రతతో ఉంచుకుంటే ఆరోగ్యకర సమాజం సాధించుకోవచ్చని మండల పరిపాలన అధికారి రామ స్వరూపు, సర్పంచ్ గడ్డం సుధలు అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చెత్తాచెదారాలు తొలగించారు. ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణాంధ్రగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకున్న ప్రతి నెల మూడవ శనివారం థీమ్‌లో భాగంగా నేడు ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు పడేయడం, వాటిలో విష పదార్థాలు భూమిలో కలసి పోవడం వల్ల కాలుష్యం పెరుగుతుందని అన్నారు. అందుచేత ఈ కాలుష్యాన్ని నివారించడానికి ప్రభు త్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే ఈ-వేస్టేజ్ రీసైక్లింగ్‌కు ప్రజలంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్స్, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామి సన్నిధిలో హైకోర్టు జడ్జ్




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామివారిని శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి తర్లాడ రాజశేఖర్‌రావు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు వీరికి ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, అర్చకులు స్వాగతం పలికి స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు, చరిత్ర పుస్తకం, శేషవస్త్రం అందించారు.

# లాభాల బాటలో ఆర్టీసీ

– డిస్టిక్ ప్రజా రవాణా అధికారి రాఘవ కుమార్



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** యాత్రికులకు తగు వసతులు కల్పించి ఆర్టీసీని లాభాల బాటలో పైనింపజేసేందుకు కృషి చేస్తానని జిల్లా ప్రజా రవాణా అధికారి రాఘవ కుమార్ అన్నారు. ఆయన శనివారం వాడపల్లి రావులపాలెం ఆత్రేయపురం బస్టాండ్లను తనిఖీ చేశారు. అక్కడ ప్రయాణికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రయాణికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ అన్ని డిపోల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు స్వచ్ఛభారత్ కార్యక్రమాల వంటి చేపట్టి ఆదర్శంగా నిలుపుతామన్నారు. ముఖ్యంగా బస్సులు సమయపాలన పాటించడం ద్వారా ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. మరుగుదొడ్లు లేనిచోట్ల నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తొలితగా వాడపల్లి వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట రావులపాలెం డిపో మేనేజర్ జి.జి.వి.రమణ, స్టేషన్ మేనేజర్ గురవయ్య నాయుడు తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థులు సహకారంతో..

## డిగ్రీ కళాశాలలో ద్వారం, వాహన షెడ్ ప్రారంభం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గతంలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆర్థిక సహకారంతో సుమారు రూ.6 లక్షలతో నిర్మించిన ప్రధాన ద్వారం (ఆర్చ్), ద్విచక్ర వాహనాల షెడ్ ను శనివారం ప్రారంభించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె వసుధ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాలలో నూతనంగా నిర్మించిన కళాశాల ఆర్చ్, కీర్తిశేషులు శ్రీ బత్తుల తాతారావు (రంపచోడవరం మాజీ ప్రెసిడెంట్) ముఖ ద్వారము, స్కూటర్ షెడ్‌ను వారి కుమారులు బత్తుల సురేష్ బాబు, బత్తుల మహేష్ బాబు, బత్తుల రత్నశేఖరరావు, సోదరి కనకవల్లి చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఫార్మర్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పూర్వ విద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ పి.నాగ వీరభద్రరావు పర్యవేక్షణలో కళాశాల అధ్యాపకులు డి.రవి కుమార్ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ మాట్లాడుతూ కళాశాల పూర్వ విద్యార్థి బత్తుల రత్నశేఖరరావు రంపచోడవరం కళాశాలలో డిగ్రీ చదివి అత్యున్నత స్థాయికి ఎదిగి ఈరోజు తాను చదివిన కళాశాలకు ఆరు లక్షల రూపాయలతో కళాశాల ఆర్చ్, స్కూటర్ షెడ్ నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. అలాగే ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో బత్తుల రత్నశేఖరరావు అన్నదమ్ములు, సహోదరి ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై రాజవొమ్మంగిలో విజయోత్సవ ర్యాలీ

– అమరులకు ఘన నివాళులు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తూ ఒక రాజపత్రాన్ని విడుదల చేయడం పై ఏజెన్సీ ప్రాంతమైన రాజవమ్మంగిలో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు మోర్త బుజ్జిఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మందకృష్ణకు జై అంటూ నినాదాలు చేశారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అమరులైన మాదిగ జాతి బిడ్డలకు ఘనన్ని వాళ్ళర్పించారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూఎస్సీ వర్గీకరణ అమలు అవటానికి మా జాతి ముద్దుబిడ్డ అయినటువంటి పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అన్న చేసిన కృషి మేము మాటల్లో చెప్పలేనిదని ఎందుకంటే ఆయన ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమాన్ని స్థాపించి 30 సంవత్సరాలు గడిచిందని అప్పటినుండి అలుపెరగని పోరాటం చేసి ఎన్నో ఒడిదుడుకులు ఎదురుకొనిఎన్నో కష్టనష్టాలను చవి చూసి చివరకు జైలు జీవితాన్ని కూడా అనుభవించి మా జాతి అవునత్యాన్ని పెంచడం కోసం ఆయన చేసిన పోరాటం మేము మరువలేనిదని ఈరోజు మేము మాదిగ జాతి బిడ్డలమని గర్వంగాచెప్పుకోవడానికి మా జాతి ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ అన్న,భూమి మీద ఈ జాతి బ్రతికి ఉన్నంతకాలం మందకృష్ణ మాదిగ సేవలను స్మరించుకుంటూనే ఆయనరుణం తీర్చుకుంటామన్నారు. అలానే ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు , ప్రధానమంత్రి నరేంద్ర మోది కియావత్ మాదిగ జాతి రుణపడి ఉంటుందని, అలానే నియోజకవర్గ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్ కు జిల్లామాదిగ జాతి తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోగుండేపల్లి జీవరత్నం ,బోడపాటి కామరాజు ,కాకాడ రాజేశ్వరి ,మోర్త అరుణ, గోరంట్ల విజయ, అయినవిల్లి ఏసురత్నం, ఖండేలి నరసమ్మ, బొండాడ ప్రేమ కుమారి తదితరులు ఉన్నారు.

# త్రైత సిద్ధాంత క్యాలెండర్ పంపిణీ..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలో త్రైత సిద్ధాంతం వారి యుగాది తెలుగు శ్రీ విశ్వా వసు నామ సం.రం. త్రైత శకం 47 వ సంవత్సరం తెలుగు ఉగాది క్యాలెండర్‌ల వితరణ. త్రిమత ఏకైక గురువు, ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి రాజమండ్రి కమిటీ వైస్ ప్రెసిడెంట్ దవులూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఏలేశ్వరం మున్సిపల్ చైర్ పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య , ఏలేశ్వరం తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జ్, యువ నాయకుడు బొదిరెడ్డి గోపి,చల్లా గణేష్ కడింశెట్టి వాసు, బోర్లు సత్తిబాబు, పైల శ్రీధర్,వైభోగం సుబ్బారావు, బాతు చిరంజీవి గారికి తదితర తెలుగుదేశం సభ్యులకు, ఏలేశ్వరం పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ సత్యనారాయణ ఆనంద్ కుమార్, గర్ల్స్ హైస్కూల్ హెడ్మాస్టర్ . గణపతి రావు , ఏలేశ్వరం పట్టణ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ రామలింగేశ్వర రావు, పెంటకోట వెంకటరమణ కానిస్టేబుల్ గాయత్రి, మూది నారాయణస్వామి, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ శైలజ ఈ ఉగాది తెలుగు కాల సూచికలను (క్యాలెండర్లు) వితరణ చేయడం జరిగింది. ఈ క్యాలెండర్లను తీసుకున్న సభ్యులు మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానంతో రూపొందించి, ఇంకా చాలా విశేషాలతో దేవాలయ రహస్యాలు, ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల విశిష్టత మరియు తెలుగు నెలల విశిష్టత, భగవద్గీత శ్లోకాల ఆధారంగా ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం అందులో పొందుపరిచి స్వామి వారిచే త్రైత సిద్ధాంత భగవద్గీత రచించడం జరిగింది అన్నారు. ఉగాది పండుగలు దాగిన రహస్యాలు, దేవుడి ధర్మాలు, శ్రీ వేమన యోగి దేవుని అంశ అనియు, విశ్వదాభిరామ వినురవేమ యొక్క అతి రహస్యమైన వివరమును తెలియజేస్తూ ఆయన భగవంతుడు అనే విషయం, జ్యోతిష్య శాస్త్రం మూఢనమ్మకం కాదని శ్రీ స్వామి వారు అన్నారు. తెలుగు భాష యొక్క ఔన్నత్యమును, మరియు తెలుగు అంకెలలో369లలో దాగి అన్న రహస్యాన్ని దీనిలో ఎంతో ఆత్మ జ్ఞానం ఇమిడి ఉన్నదని సంఖ్యాశాస్త్రపరంగా తెలియజేసి భగవద్గీత పదము యొక్క అర్థాన్ని తెలియజేస్తూ భగవంతుడు గీసిన హద్దు లేదా గీత అనియు,తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులతో ఆంగ్ల తేదీలను పొందుపరిచి తయారుచేసిన ఇటువంటి గొప్ప కాలసూచికను క్యాలెండర్లను అందించడం ప్రజలందరూ హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక రాజమండ్రి కమిటీ సభ్యులు దవులూరి వెంకట్, కీలు శాంతి, కీలు దేవి, కీలు సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

# అక్షయ తృతీయ సందర్భంగా కీర్తిలాల్స్‌లో ప్రత్యేక ఆఫర్లు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ వజ్రాల ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన కీర్తిలాల్స్ ఈ అక్షయ తృతీయ పండుగను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ఉత్తేజకరమైన కొత్త ఆఫర్లతో ముందుకొచ్చిందని కీర్తిలాల్స్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ చెప్పారు. ఇప్పటి నుండి అక్షయ తృతీయ వరకు, వినియోగదారులు వజ్రాభరణాలపై క్యారెట్‌కు రూ.20,000 తగ్గింపు పొందవచ్చని, బంగారు ఆభరణాలపై గ్రాముకి రూ.75 తగ్గింపు పొందవచ్చు అన్నారు. అక్షయ తృతీయ కొత్త ఆరం భాలకు, ముఖ్యంగా బంగారు వజ్రాల ఆభరణాల కొనుగోలుకు శుభదాయకమైన రోజుగా పరిగణించబడుతుందన్నారు. ఈ ప్రత్యేక సందర్భాన్ని మరింత అర్థవంతంగా మార్చేందుకు, కీర్తిలాల్స్ వద్ద అత్యుత్తమ సహజ వజ్రాల సేకరణలపై సాటిలేని పొదుపులను అందించేందుకు తాము రాయితీలు అందిస్తున్నామని తెలిపారు.ప్రతి ఆభరణంతో నాణ్యత, హస్తకళ, మరియు వినియోగదారులకు అందించాలన్నదే కీర్తి లాల్స్ కట్టుబాటు, ఈ పండుగ సీజన్లో ప్రత్యేక ఆఫర్లను వినియోగదారులకు అందించగల గడం మాకు గర్వకారణంగా ఉందన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ అన్ని కీర్తిలాల్స్ స్టోర్లలో వారి అధికారిక వెబ్సైట్‌లో అందుబాటులో ఉంద న్నారు.దీని ద్వారా



వినియోగదారులు విలువైన బంగారు, వజ్రాల ఆభం౼ణాల్లో పెట్టుబడి పెట్టుతూ అక్షయ తృతీయ పండుగను ప్రత్యేకంగా జరుపుకునే అవకాశం పొందుతున్నారని చెప్పారు.

# ఆదిత్య కళాశాలలో క్రోమటోగ్రఫీ పద్ధతులపై సెమినార్ మరియు వర్క్‌షాప్



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) రసాయన శాస్త్ర విభాగం మరియు యూకే కు చెందిన రాయల్ సొసైటీ అఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో ఆధునిక క్రోమటోగ్రఫీ పద్ధతులపై రీసెర్చ్ స్కాలర్ మరియు పీజీ విద్యార్థులకు రెండు రోజుల సెమినార్ మరియు వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య కళాశాలలో ఏప్రిల్ 25,26 తేదీలలో క్రోమటోగ్రఫీ పద్ధతులపై రెండు రోజుల సెమినార్ మరియు వర్క్‌షాప్ నిర్వహించుటకు బ్రోచర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా ఆదికవి నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగ బోర్డు అఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ బి జగన్మోహన్ రెడ్డి వ్యవహరిస్తారని డాక్టర్ నాయుడు తెలిపారు.

బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు, కన్వీనర్ డాక్టర్ బి. జగన్మోహన్ రెడ్డి, ఆదిత్య రసాయన శాస్త్ర విభాగాధిపతి కె.సురేష్ కుమార్, అధ్యాపకులు కె.నాగు పాల్గొన్నారు. ఈ కార్యశాలకు రాయల్ సొసైటీ అఫ్ కెమిస్ట్రీ యూకే ఎల్ ఎస్ డి ఇండియా చైర్మన్ ప్రొఫెసర్ వి పీసపాటి, డైసెల్ టెక్నాలజీస్ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ ఎం. వి నరేంద్ర కె తల్లూరి యు. ఎస్.ఎ కి చెందిన విష్ణు మారిశెట్టి,డాక్టర్ ఎస్ రామకృష్ణవక్తలుగా వ్యవహరిస్తారని డాక్టర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రనినికి హాజరు అయ్యేవారు 24 ఏప్రిల్ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్న కెమిస్ట్రీ విభాగాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.

## కాకినాడ ఆర్ఎంసి క్రీడా ప్రాంగణాన్ని తెరవాలి - వాకర్స్ వినతి



కాకినాడ, మేజర్ న్యూస్ : ఎందరో ఆరోగ్య పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తూ నెలల తరబడి మూసి ఉన్న కాకినాడ రంగరాయ వైద్య కళాశాల క్రీడా ప్రాంగణాన్ని వెంటనే తెరవాలని సీనియర్ వాకర్స్ కళాశాల యాజమాన్యానికి జిల్లా ఉన్నత అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం ఉదయం 6 నుండి 7 గంటల వరకు క్రీడా ప్రాంగణం వద్ద సమావేశమై తమకు న్యాయం కావాలంటూ నినాదాలు చేశారు. సీనియర్ సిటిజన్స్‌తో పాటు మహిళలకు వ్యాయామ పరంగా నడవడానికి ఉపయోగపడుతున్న ప్రాంగణాన్ని ఎవరో ఆకతాయి చేసిన పనికి నెలల తరబడి మూసివేయటం తగదని వారు వాదించారు. ప్రభుత్వం ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా వెంటనే ప్రాంగణాన్ని తెరవాలని సీనియర్ న్యాయవాది మెరల నరసింహారావు కోరారు. ప్రభుత్వం ఇటువంటి ప్రాంగణాలను క్రీడల కోసం వినియోగించుకోవచ్చునని ఉత్తర్వులు ఇచ్చిందని, ఈ కారణంగా వెంటనే ప్రాంగణంలో నడకకు ఉన్న నిషేధాన్ని ఎత్తివేయాలని గన్ని చౌదరి, మేకా శ్రీనివాస్ కోరారు. రోజంతా కాకపోయినా కనీసం ఉదయం సాయంత్రం రెండేసి గంటల చొప్పున నడకకు అవకాశం ఇవ్వాలని వాకర్స్ తరఫున పుట్టా సోమన్న చౌదరి, ఉప్పలపాటి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. క్రమశిక్షణ కోసం అవసరమైతే గుర్తింపు కార్డులు ప్రవేశపెట్టినా, స్వల్పంగా రుసుము విధించినా తాము సిద్ధమేనని మారిన శివ, గోలి శ్రీనివాస్, పాలచర్ల బద్రి, మల్లిపూడి భద్రరావు, భాష్యం గోవిందరాజు, సత్తిరాజు ప్రకటించారు. అరగంటపాటు శాంతియుతంగా నినాదాలు చేసి అందరి దృష్టిని ఆకర్షించారు.

## నాటుసారాపై పోలీసుల దాడి- ఒక వ్యక్తి అరెస్ట్



**కాకినాడ,మేజర్‌న్యూస్:**నాటుసారాపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం సామర్లకోట మండలం వి.కె.ఆర్.పురం గ్రామంలో పోలీసులు జరిపిన దాడులలో 10 లీటర్లు నాటు సారాయితో అంజంగి వీరభద్రరావు అనే వ్యక్తిని అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.ఈ దాడులను సిఐ కె.రామ్మోహనరావు ఆధ్వర్యంలో ఎస్సై ఎం.వి.వి.బి. కుమార్,హెడ్ కానిస్టేబుల్ వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి పీ.త్రీనాథ్..కలెక్టరేట్ సిబ్బందితో కలిసికలెక్టరేట్ కార్యాలయం వివిధ విభాగాల్లో ఉపయోగించని, పాడై పోయినఎలక్ట్రానిక్,ఎలక్ట్రికల్ వస్తువులను సేకరించి గదులను శుభ్రం చేశారు. పర్యావరణానికి ఈ-వ్యర్థలతో పొంచి వున్న ప్రమాదం గుర్తించి వాటి బారి నుంచి తప్పించు కునేందుకు ఈ-వ్యర్థలను అన్నింటిని సేకరించే వారికి అప్పగించారు.

ఈ సందర్భంగా సీపీవో పీ.త్రినాథ్ మాట్లాడుతూ.. ఉపయోగించని ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువులు కార్యాలయాల్లో, నివాసముండే ప్రాంతాల్లో ఎక్కువ రోజులు ఉంచడం హానికరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు ఈ-వ్యర్థలపై ప్రతిఒక్కరికి అవగాహన పెంపొందించే లక్ష్యంతో సిబ్బంది అందరితో మానవహారం నిర్వహించి, ప్రతిజ్ఞ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్మోహన్ రావు, కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, పౌరసరఫరాలు వికాస కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న వ్యర్థాలతో ఆరోగ్యంపై ప్రభావం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పెరుగుతున్న వ్యర్థాలతో ఆ ప్రభావం ప్రజలు ఆరోగ్యంపై పడుతుందని, కాబట్టి ప్రతిఒక్కరూ సాధ్యమైనంత వరకు పరిశుభ్రత పాటించాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం విజ్ఞప్తి చేశారు. స్వర్ణ ఆంధ్రా – స్వచ్ఛ ఆంధ్రా లో భాగంగా శనివారం'ఈ వేస్ట్ డిస్పోజల్స్'అనేఅంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పాల్గొన్నారు. ఈసందర్భంగా స్థానిక ఐటీడీఏ కార్యాలయం నుండి ఎంపిడివో సుండం శ్రీనివాసు దొర ఆధ్వర్యంలో ర్యాలీ ప్రారంభించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేసి, వ్యర్థ పదార్ధాలపై యుద్ధం – స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఆతర్వాత స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో గ్రామ సభ నిర్వహి ంచడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎలక్ట్రానిక్ వ్యర్థలను అదుపులో ఉంచడం, పెరుగుతున్న ఈ వ్యర్థాలు, ఆరోగ్యం, పర్యావరణపై దాని ప్రభావంపై అవగాహన కల్పించారు. అలాగే కార్యాలయాలు ప్రాంగణంలో పరిశుభ్రత పాటించడం, కార్యాలయం వ్యవస్థ, ప్రింటర్లు, ఫైల్స్‌రాక్‌అరమరాలు,ఇతర ఇంఫర్మేషన్ టెక్నాలజీ సామాగ్రి దుమ్ము దూలపటం, పరిశుభ్రత చేయుట, మౌళిక సదుపా యాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడటం, కార్యాలయాల్లో టాయి లెట్స్ నిర్వహణ మొదలగు విషయాలపై మండల, డివిజన్ స్థాయి అధికా రులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పరిశుభ్రంగా ఉంచేవిధ ంగా చూడవలసిందిగా సూచించారు.ఎంపిడివో సుండం శ్రీనివాసు దొర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ వర్కర్లు, సూపర్వైజర్లు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది హాజరె య్యారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ఉలవల లక్ష్మి, మండల ప్రత్యేక అధికారి అహ్మద్ ఆసీఫ్,డిఎల్‌డిఓ కోటేశ్వరారావు, ఐటీడీఏ ఎపిఓ జనరల్ డిఎన్‌వి రమణ,ఉపాధిహామీఏపిడి శ్రీనివాస రావు,పం చాయతీ విస్తరణ అధికారిపద్మజ,వార్డు మెంబర్లు, అధికారులు, పంచా యతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# భజన కళాకారుల గుర్తింపుకు కృషి సంఘ అధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** భజన కళాకారుల గుర్తింపుకు కృషి చేయడం జరుగుతుందని, శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రం, గౌరవాధ్యక్షులు పోతుల వీరన్న చౌదరిలు పేర్కొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులతో పెద్దాపురం పట్టణంలోని మరిడమ్మ దేవస్థానం ప్రక్కన గల తాపీమేస్త్రిల సంక్షేమ సంఘ భవనంలో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు యడవిల్లి సూర్యచక్రం మాట్లాడుతూ భజన కళాకారులకు గుర్తింపు కార్డులు త్వరలో ఇవ్వడం జరుగుతుందని, అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రాలలో భజన కళాకారులతోభజనకార్యక్రమాలు నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, భజన కళాకారుల సంఘంలో ఆర్థిక అవసరాలు గల సభ్యులకు ఆర్థిక సహకారం అందజేయడం జరుగుతుందని, వారు తెలిపారు. పలువురు సభ్యులు సంఘాభివృద్ధికి పలు సూచనలుచేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షు లు ఎనుగంటి రామకృష్ణ, సెక్రటరీ గడపా శివబాబు, జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాదరావు, కోశాధికారి పంచాది రామకృష్ణ, దువ్వా అచ్చారావు, గోపు సూరిబాబు, బండారు మంగబాబు, చవిటి పల్లి త్రిమూర్తులు, కొత్త శ్రీనివాసరావు, కవి శ్రీ నీలం శ్రీను, ఏలిశెట్టి కామరాజు, కామన స్వామి, వెంకటరమణ, వాసు, పెదకాపు, సత్తిబాబు, వీరబాబు, నాగభూషణం, ప్రభాకరరావు, సత్యనారాయణ, పలువురు భజన కళాకారులు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక జగన్నాధపురం మల్లాడి సత్యలింగం నాయకర్ చారిటీస్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణలో భాగంగా శనివారం నాడు సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా శిబిరంలో 108 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ పాఠ్యపుస్తక రచయిత, సైన్స్ ప్రమోటర్ రాయపాటి శివ నాగేశ్వరరావు 28 సైన్స్ ప్రయోగాలు చేసి, వివరించి, విద్యార్థులతో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.ఎస్.ఎన్. చారిటీస్ కార్యనిర్వహణాధికారి, సహాయక కమీషనర్ మరియు కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రం పై విద్యార్థులలో ఆసక్తి పెంపొందించేందుకు మరియు ప్రయోగాత్మక విజ్ఞానాన్ని ప్రోత్సహించేందుకు సైన్స్ ప్రయోగాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించబడిందనితెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యా యుడుఎం.ఎస్.సుబ్రహ్మణ్యంమాట్లాడుతూఈతరహా శిక్షణ కార్యక్రమాలు యువతలో పరిశోధనలపై ఆసక్తిని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈకార్యక్రమంలో బాలవేదిక కన్వీనర్ నోరి బలరామకృష్ణ, సి.సి.ఆర్.టి.రిసోర్స్ పర్సన్ కె.వి.ఎస్.ఎస్ ప్రసాద్, ఉపాధ్యాయులు జి.మేరి విజయకుమారి,వి.పద్మావతి, జి.శ్రీనివాస్, ఎం.వి.ఎస్ శివరామకృష్ణ, కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నేరాలపై డ్రోనాస్త్రం

**– అసాంఘీక కార్యకలాపాలపై నిఘా**

**– సాంకేతిక పరిజ్ఞానంతో చెక్ – ఎస్సై మౌనిక**



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ఎస్పి బిందు మాధవ్, డిఎస్పి డి.శ్రీహరిరాజుల ఆదేశాల మేరకు సిఐ విజయ్ శంకర్‌ల ఆధ్వర్యంలో పెద్దాపురం ఎస్సై వి.మౌనిక పర్యవేక్షణలో అసాంఘీక కార్యకలాపాలపై డ్రోన్లు ఉపయోగించి నిఘా పెట్టడం జరిగిందని, ఎస్సై వి.మౌనిక తెలిపారు.నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు సాంకేతిక పరిజ్ఞానం పూర్తిస్థాయిలో వినియోగించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు సమకూర్చిన డ్రోన్‌లను రంగంలోకి దింపి వీటి సాయంతోఅన్ని ప్రాంతాలను జల్లెడ పట్టడంతో పాటు ముఖ్య కూడళ్లు, శివారు ప్రాంతాలలో నిఘా నేత్రాలతో విస్తతంగా గమనించడం జరుగుతుందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాలు, సభలు, సమావేశాలు, సంబరాలు, తీర్థాలు, జాతరలు ఇలా ఎక్కడ అయిన డ్రోన్‌లతో పర్యవేక్షించి, నిఘా చేపట్టడం జరుగుతుందని ఎస్సై మౌనిక తెలిపారు.

### ఈనెల 21న కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 21న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూవిధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండలస్థాయిలో జరిగే ప్రజాఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండలస్థాయి అధికారులుఅందరూ విధిగా ఉదయం 9:30గంటలకుహాజరుకావాలనిజిల్లాకలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

# సందీప్ కిషన్, రీతూ వర్మ జంటగా నటించిన కామెడీ ఎంటర్ టైనర్ మజాకా

**– ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో..**




**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమాతో వచ్చేస్తోంది. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రల్లో నటించిన 'మజాకా' సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో రాజేష్ దండా నిర్మించిన కామెడీ ఎంటర్టైనర్ 'మజాకా' ఈ ఆదివారం(ఏప్రిల్ 20) సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో.. ఈ సినిమా కథ విశాఖపట్నంలో సాధారణ జీవితాన్ని గడిపే కృష్ణ (సందీప్ కిషన్), అతని తండ్రి వెంకట రమణ (రావు రమేష్) చుట్టూ తిరుగుతుంది. కృష్ణకు పెళ్లి సంబంధాలు కుదరకపోవడంతో వెంకట రమణ మొదట తాను వివాహం చేసుకుని తర్వాత కృష్ణకు వధువును చూడాలనుకుంటాడు. కృష్ణకు మీరా (రీతూ వర్మ) పరిచయమవుతుంది, అదే సమయంలో వెంకట రమణకు యశోద (అన్షు సాగర్) కలుస్తుంది. వారి జీవితాలు ఎలా మారతాయి, మీరా మరియు యశోద ఎందుకు కలవాల్సి వస్తుంది, వారి వివాహాలు ఎలా జరుగుతాయనే విషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే మజాకా సినిమా తప్పకుండా చూడాల్సిందే!మజాకా కామెడీ ఎంటర్‌టైనర్గా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. ఈ సినిమాలోని హృదయాలను హత్తుకునే సన్నివేశాలు, భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్, అన్షు సాగర్ ప్రధాన పాత్రలు పోషించగా మురళీ శర్మ, హైపర్ ఆది, శ్రీనివాస్ రెడ్డి ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. కడుపుబ్బా నవ్వించే మజాకా సినిమాని మీరూ మిస్ కాకుండా చూసేయండి.